NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2023

TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours 100 marks

PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY

1. This question paper consists of 10 pages. Please check that your question paper is complete.

2. Read the instructions to each question carefully.

3. Answer ALL the questions.

4. All answers must be in Telugu.

5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.

6. It is in your own interest to write legibly and to present your work neatly.

IEB Copyright © 2023

SECTION A 1 వ భాగము - గ్రహించుట

QUESTION 1

ఇచ్చిన సింహము - కుందేలు కథను చదివి, అర్థం చేసుకుని, అడిగిన ప్రశ్నలకు అడిగినట్లుగా వివరంగా జవాబులను తెలుగులో వ్రాయండి.

సింహము - కుందేలు

ఒక అడవిలో ఒక సింహము ఉండెను. అది అడవిలోని అన్ని జంతువులను వేటాడి చంపి తిను చుండెను. ప్రతి రోజు అనేక జంతువులు మరణించు చుండెను. అందువలన అడవిలోని జంతువులన్నియు సభచేసి సింహముతో ఒక ఒప్పందము చేసికొన్నవి. ఆ ఒప్పందము ప్రకారము దినమునకు ఒక జంతువు చొప్పన సింహమునకు ఆహారముగా వెళ్ళుటకు తీర్మానించినవి. అప్పటి నుండి ప్రతి రోజు ఒక జంతువు సింహమునకు ఆహారముగా వెళ్ళుచుండెను. ఇట్లు కొంతకాలము జరిగెను. ఒక నాడు కుందేలు వంతు వచ్చినది.

కుందేలు చాల చిన్న జంతువు. అయినను అది తన బుద్ధి బలముతో సింహమును మోసము చేసి చంపదలచెను. సింహపు బారినుండి తప్పించుకొనుటకై అది ఒక ఉపాయమును ఆలోచించేను. కుందేలు చాల ఆలస్యముగ సింహము కడకు వెళ్ళెను. సింహము మిక్కిలి ఆకలిలో ఆలస్యమైన దనెడు కోపముతో గర్జించు చుండెను. అప్పుడు కుందేలు గడగడ వణుకుతతూ "మహాప్రభూ! నేను సరిగా వేళకు బయలుదేరితిని. అడవి మధ్యలో నన్ను మరియొక సింహము అడ్డగించినది.

నేను మీ పరాక్రమమును గురించి చెప్పితిని. అందులకు ఆ సింహము "మండిపడి ఈ అరణ్యమున నేను కాక మరియొక సింహమున్నదా! అట్లయిన మీ రాజును పిలుచుకొని రమ్ము" అని చెప్పినది. పిమ్మట నేను ఎట్లో తప్పించుకొని వచ్చితిని. కనుకనే ఇంత ఆలస్యమైనది." అని పలికినది. అందులకు ఆ సింహము కోపించి, "వెంటనే ఆ సింహము కడకు నన్ను తీసికొని పొమ్ము. ఎవరు పరాక్రమ వంతులో తేల్చెదను." అని పలికెను. కుందేలు ఆ సింహమును ఒక పాడుబడిన నూతివద్దకు తీసికొని వెళ్ళినది. ప్రభూ, ఆ సింహము ఇందులోనే ఉన్నది". అని బావిలోనికి చూపినది. అది బావి నీటిలో తన నీడను చూచి మరియొక సింహమని తలచి దానిని చంపుటకు బావిలోకి దూకి మరణించినది. అప్పటినుండి అడవిలోని జంతువులకు సింహపు బాధ తప్పినది. కుందేలు బుద్ధిబలమునకు అన్ని జంతువులు మెచ్చుకొన్నవి.

నీతి: ఈ కథవలన "దేహబలము కన్న, బుద్ధిబలమే గొప్ప " అను నీతిని తెలిసికొను చున్నాము.

"తొలకరి చినుకులు-3, తెలుగు వాచకం"

IEB Copyright © 2023

1.1 పైన ఇచ్చిన సింహము - కుందేలు కథను చదివి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1.1.1 అడవిలోని జంతువులన్నియు సభచేసి సింహముతో ఏమి చేసికొన్నవి? (2)

1.1.2 ప్రతి రోజు ఎన్ని జంతువులు సింహమునకు ఆహారముగా వెళ్ళుచుండెను? (2)

1.1.3 కుందేలు భుద్ధిబలముతో సింహమును ఏమి చేయదలచెను? (2)

1.1.4 కుందేలు సింహమును ఎక్కడికి తీసుకొని వెళ్ళెను? (2)

1.1.5 సింహము నూతిలో తన బింబమును చూచి ఏమి చేసెను? (2)

1.2 ఈ క్రింది వాక్యములు నిజమా లేక అబద్ధమా?

1.2.1 ఒక అడవిలో ఒక నక్క ఉండెను. నిజము/అబద్ధము (1)

1.2.2 కుందేలు చాలా చిన్న జంతువు. నిజము/అబద్ధము (1)

1.2.3 ఉపాయమును ఆలోచించిన కుందేలు ఆలస్యముగా సింహము దగ్గరకు వెళ్ళెను. నిజము/అబద్ధము (1)

1.2.4 సింహమును చంపుటకు కుందేలు ఏనుగుని తోడు తీసుకొని వెళ్ళినది. నిజము/అబద్ధము (1)

1.2.5 బుద్ధిబలము కన్నదేహబలము గొప్ప. నిజము/అబద్ధము (1)

1.2.6 సింహము ముళ్ళపందితో పోరాడి చనిపోయెను. నిజము/అబద్ధము (1)

1.2.7 కుందేలుకు నక్క ఒక చక్కని ఆలోచన చెప్పెను. నిజము/అబద్ధము (1)

1.2.8 సింహమును ఎలుక కాపాడ దలచెను. నిజము/అబద్ధము (1)

1.2.9 కోతి ఎగిరి పోయి చెట్టు కొమ్మ మీద కూర్చుండెను. నిజము/అబద్ధము (1)

1.2.10 సభలో అన్ని జంతువులు కలిసి ఒక ఒప్పందం చేసుకొన్నవి. ని/అ (1)

1.3 క్రింది పదములకు బహువచనములు వ్రాయండి.

1.3.1 సింహము (1)

1.3.2 చెట్టు (1)

1.3.3 కోతి (1)

1.3.4 అడవి (1)

1.3.5 బావి (1)

IEB Copyright © 2023

1.4 క్రింది వాక్యములలోని ఖాళీలను పూరించండి.

కుందేలు చాల చిన్న జంతువు. అయినను అది తన (1.4.1) తో సింహమును మోసము చేసి (1.4.2) సింహపు బారినుండి తప్పించుకొనుటకై అది ఒక (1.4.3) ను ఆలోచించేను. కుందేలు చాల (1.4.4) గ సింహము కడకు వెళ్ళెను. (1.4.5) మిక్కిలి (1.4.6) లో ఆలస్యమైన దనెడు కోపముతో (1.4.7) చుండెను. అప్పుడు కుందేలు గడగడ (1.4.8) "మహాప్రభూ! నేను సరిగా వేళకు (1.4.9) దేరితిని. అడవి మధ్యలో నన్ను (1.4.10) సింహము అడ్డగించినది. (10)

1.5 క్రింది పదములను క్రమ పరచి సరిగా వ్రాయండి.

1.5.1 హా ం ము సి (1)

1.5.2 లు ం దే కు (1)

1.5.3 లు ం పు తు జ (1)

1.5.4 య ఉ పా ము (1)

1.5.5 డ గ డ గ (1)

1.5.6 ప ం డి డి మ (1)

1.5.7 అ ణ్య ర ము (1)

1.5.8 ర ం మ ణి ను చె (1)

1.5.9 హా ల ము బ దే (1)

1.5.10 ల ద్ధి బు ము బ (1)

1.6 క్రింది వాక్యములను క్రమ పరచి సరి అయిన అర్థం వచ్చే టట్లువ్రాయండి.

ఉదా: వంతు నాడు కుందేలు ఒక వచ్చినది → ఒక నాడు కుందేలు వంతు వచ్చినది.

1.6.1 ఒక సింహము లొ ఉండెను అడవి ఒక (1)

1.6.2 అది ఆలోచించెను ఉపాయము ఒక (1)

1.6.3 సింహము కుందేలు కడకు ఆలస్యముగ చాల వెళ్ళెను (1)

1.6.4 జంతువులు అన్ని బుద్ధిబలమునకు కుందేలు కొన్నవి మెచ్చు (1)

1.6.5 బలము బలము బుద్ధి దేహ గొప్ప కన్న (1)

1.6.6 వేళకు బయలు సరిగా మహ ప్రభూ! నేను దేరితిని (1)

1.6.7 వచ్చితిని నేను పిమ్మట తప్పించుకొని ఎట్లో (1)

1.6.8 గురించి మీ నేను చెప్పితిని పరాక్రమమును (1)

1.6.9 వంతులో ఎవరో తేల్చెదను పరాక్రమ (1)

1.6.10 లోనికి అని చూపినది బావి (1)

IEB Copyright © 2023

1.7 క్రిందఇచ్చినఖాళీలనుసరిఅయినపదమునుఎన్నుకొనిపూరించుము.

1.7.1 ఒక అడవిలో ఒక _____ ఉండెను.

A నక్క B కోతి

C సింహము D కుక్క (1)

1.7.2 ఒకనాడు _____ వంతువచ్చినది.

A ముంగీస B కోతి

C కుందేలు D ఏనుగు (1)

1.7.3 దినమునకు ఒక జంతువు చొప్పున సింహమునకు ఆహారముగా వెళ్ళుటకు _____

A ఉపకారము

B అపకారము

C తీర్మానించినవి

D సహకారము (1)

1.7.4 దేహ _____ కన్న బుద్ధిబలము గొప్ప.

A కలము B బలము

C పలము D స్థలము (1)

1.7.5 సింహము బారి నుండి తప్పించు కొనుటకై కుందేలు ఒక _____ ను ఆలోచించెను.

A అపాయము

B సహాయము

C ఉపాయము

D వెటకారము (1)

60 marks

SECTION B **2** వ భాగము:

QUESTION 2

కింద ఇచ్చిన కథను చదివి, దాని అర్థం చేసుకుని, కింద ప్రశ్నలకు జవాబు రాయండి.

కథ : తెలివైన కాకి బావ

అనగనగా ఒక కాకి . అది, ఒక రోజున ఊరంతా తిరిగి చిన్న రొట్టె ముక్క సంపాదించుకుని ,ఒక చెట్టు మీద కూర్చుంది.

ఒక నక్క , దూరం నుంచి కాకిని చూసి, దాని రొట్టెని కాజేయాలనే దుర్బుద్ధితో ఆ చెట్టు కిందకు చేరింది. "కాకి బావా, కాకి బావా! నువ్వు కమ్మగా పాడతావట! ఒక పాటపాడవా?" అని నవ్వుతూ కాకిని అడిగింది. కాకినోరు తెరిస్తే , రొట్టె ముక్క కింద పడిపోతుంది కదా అని నక్క ఆశ .

కాకి సరేనని తల ఊపి, రొట్టె ముక్కని కాలి కింద జాగ్రత్తగ పెట్టుకుని , " కాకా ,కాకా" అని పాడి, పాట బాగుందా నక్క బావా? అని అడిగింది.

రొట్టె ముక్క కింద పడనందుకు నక్క కొంచెం నిరాశ పడింది .అయినా, మళ్ళీ కాకితో , "నీ పాట చాలా బాగుంది కాకి బావా! నువ్వు నాట్యం కూడా చక్కగ చేస్తావట. నీ ఆట కూడా చూపించవా? "అని మళ్ళీ అడిగింది. కాకి నాట్యం చేస్తే, అప్పుడైనా రొట్టె ముక్క కింద పడుతుంది కదా అనే ఆశతో!

కాకి ,కాలి కింద పెట్టుకున్న రొట్టె ముక్కని గబగబా తినేసి ,కొమ్మమీద చకచకా గంతులేసి, " నా నాట్యం కూడా బాగుందా నక్క బావా? " **అని** నక్కని మళ్ళీ అడిగింది.

నక్క కోపంగ , "నీ పాటా ఆటా ఏడ్చినట్టే వున్నాయి గానీ,నీ తెలివి తేటలు మాత్రం అమోఘంలే" అని రుస రుస లాడుతూ వెళ్ళి పోయింది.

"తెలివైన కాకి బావ" కథను చదివి, **అర్థం** చేసుకొని అడిగిన ప్రశ్నలకు జవాబులు రాయండి.

2.1 ఇచ్చిన జవాబులనుండి సరి అయిన జవాబును రాయండి.

2.1.1 ఈ కథ పేరు ఏమి ?

(అ) కుక్క - నక్క

(ఆ) బుద్ధి అది !

(ఇ) తెలివైన కాకి బావ

(ఈ) పేద రైతు (1)

IEB Copyright © 2023

2.1.2 కాకిని బావ అని ఎవరు పిలిచేరు ?

(అ) పిచుక

(ఆ) నక్క

(ఇ) ఏనుగు

(ఈ) చీమ (1)

2.1.3 కాకి నాట్యం చేయడానికి కారణం ఎవరు ?

(అ) చీమ

(ఆ) ఏనుగు

(ఇ) పిచ్చుక

(ఈ) నక్క (1)

2.1.4 రొట్టె ముక్క ఆకరిలో ఎవరు తిన్నారు ?

(అ) నక్క

(ఆ) చీమ

(ఇ) కాకి

(ఈ) పిచ్చుక (1)

2.1.5 ఊరంతా తిరిగి కాకి ఏం సంపాదించుకున్నది ?

(అ) బెల్లం ముక్క

(ఆ) గుడ్డ ముక్క

(ఇ) రొట్టె ముక్క

(ఈ) గడ్డి (1)

2.2 ఈ కింది పదములకు బహువచనములు రాయండి .

2.2.1 ఊరు

2.2.2 పాట

2.2.3 కాకి

2.2.4 ముక్క

2.2.5 నక్క (5)

IEB Copyright © 2023

2.3 ఈ కింది పదములకు వ్యతిరేక పదములను రాయండి .

2.3.1 ఆనందం

2.3.2 కింద

2.3.3 కోపం

2.3.4 నిరాశ

2.3.5 మంచి (5)

2.4 ఈ కింది పదములు “నిజము” లేక “అబద్ధము” ?

2.4.1 కాకి ఊరంత తిరిగి ఒక చెరువు ఒడ్డున కూర్చుంది.

2.4.2 నక్క కాకిని ఒక పాట పాడమని అడిగింది.

2.4.3 రొట్టె ముక్క కింద పడనందుకు నక్క ఆనంద పడింది.

2.4.4 కాకి తన కాలి కింద వున్న రొట్టెను తినింది.

2.4.5 నక్క ఆనందంతో రుస రుస లాడుతూ వెళ్ళిపోయింది . (5)

20 marks

IEB Copyright © 2023

SECTION C **3 వ భాగము**

QUESTION 3

POEMS **పద్యములు**

3.1 క్రింది ఖాళీలను సరిఐన పదములతో పూర్తి చేయండి.

అల్పుడెపుడు (3.1.1) ఆడంబరముగాను
సజ్జ (3.1.2) బల్కు (3.1.3)
కంచు మ్రోగినట్లు (3.1.4) మ్రోగునా?
విశ్వదాభిరామ (3.1.5) వేమ!.

మేడి (3.1.6) చూడ మేలిమై యుండును
పొట్ట (3.1.7) చూడ (3.1.8) లుండు
పిరికివాని (3.1.9) బింకమీలాగురా
విశ్వదాభి (3.1.10) వినురవేమ.

"వేమన శతక నీతులు" (10)

IEB Copyright © 2023

3.2 క్రింద ఇచ్చిన బుర్రుపిట్ట గేయమును చదివి అడిగిన ప్రశ్నలకు సరిగ్గా జవాబులు వ్రాయండి.

బుర్రుపిట్ట, బుర్రుపిట్ట తుర్రుమన్నది,
ఏమిటని పలుకరిస్తే గుర్రు మన్నది,
మూతి ముడిచి మూలనక్కి కూర్చున్నది,
మాయదారి మంకుపట్టు మానన్నది,
అత్తగారి పెత్తనం సాగ నీయనన్నది,
మామగారి మంచిమాటలు వినన్నది,
ఉమ్మడింటి కాపురం చేయనన్నది,
పట్నంలో కాపురం పెడతామన్నది,
అమ్మ తెచ్చిన కొత్త చీర కట్టనన్నది,
అక్క తెచ్చిన మల్లెపూలు ముడవనన్నది,
బావ చెచ్చిన బంగారం ముట్టనన్నది,
మగని చేత మొట్టికాయ తింటనన్నది,

క్రింది పదములకు బహువచనములను వ్రాయండి.

ఉదా: పిట్ట → పిట్టలు

3.2.1 మూల (1)

3.2.2 మాట (1)

3.2.3 చీర (1)

3.2.4 మల్లెపువ్వు (1)

3.2.5 మొట్టికాయ (1)

3.3 ఈ క్రింది పదములను సరిగ్గ వ్రాయండి.

ఉదా: ట్టి య కా మొ → మొట్టికాయ

3.3.1 ర్రు న్న ది మ తు (1)

3.3.2 న్న న న ది మా (1)

3.3.3 న ది న్న వి న (1)

3.3.4 ది క న ట్ట న్న (1)

3.3.5 ది న య నీ న్న (1)

20 marks

Total: 100 marks

IEB Copyright © 2023